న్యూస్‌రీల్

125 మందికి కంటి పరీక్షలు



పెనమలూరు: మండలంలోని గంగూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకురాలు, సర్పంచి తస్లీమున్నీసా సహకారంతో ఆయాస్ కంటి ఆస్పత్రి శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించింది. 125 మంది గ్రామస్తులకు వైద్యులు కంటి పరీక్షలు చేశారు. 63 మందికి రూ.50 వేలతో సర్పంచి తస్లీమున్నీసా కళ్లజోళ్లు పంపిణీచేశారు. గ్రామ పంచాయతీలో పని చేస్తున్న 28 మంది పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచి తస్లీమున్నీసా దుస్తులు పంపిణీ చేశారు. గ్రామసభలో కార్మికులకు తలా రెండు జతల దుస్తులు అందజేశారు. నేతలు అక్బర్ పాషా, అశ్వత్‌బాషా, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం నున్న టీచర్స్ కాలనీ మక్కా మసీద్ వద్ద ముస్తాబాద్ జుమ్మా మసీద్ అజాద్ ముస్లిం కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల్‌మీరా ఆధ్వర్యంలో శుక్రవారం పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అజాద్ ముస్లిం కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలలో ఉన్నత స్థానంలో ఉన్న వారు పేద కుటుంబాలను ఆదుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు షేక్ బిలాల్, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పెదపులిపాకలో నేత్ర దానం



పెనమలూరు: మండలంలోని పెదపులిపాక గ్రామానికి చెందిన ముసునూరు సుబ్బారావు (85)శుక్రవారం మృతి చెందారు. ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సుబ్బారావు గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు సుబ్బారావు నేత్రాలను దానం చేయడానికి ముందుకొచ్చారు. సుబ్బారావు నేత్రాల (కార్నియాలు)ను ఎల్‌వీప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు సేకరించారు.

కారు యజమానిపై దాడి

పెనమలూరు: కారు యజమానిపై దాడి చేసిన పలువురిపై పెనమలూరు పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ ఎం.కిషోర్ బాబు కథనం మేరకు.. విజయవాడ కృష్ణలంక బాలాజీనగర్‌కు చెందిన చింతమనేని శరత్‌కుమార్ కానూరు ఆటోనగర్‌కు వ్యక్తిగత పనిపై కారులో వచ్చాడు. కారును రోడ్డుపక్కన పార్కు చేసి టింబర్ డిపోలోకి వెళ్లాడు. అతను తిరిగి వచ్చి చూసేసరికి అతని కారును లారీ ఢీకొట్టింది. ఈ విషయమై కానూరు మురళీ నగర్‌కు చెందిన లారీ యజమాని ఎస్.కిషోర్‌ను కారు యజమాని శరత్‌కుమార్ నిలదీశాడు. లారీ యజమాని కిషోర్, అతని వద్ద పని చేసే వేమూరి సురేంద్రకుమార్, ఎండీ సద్దాం హుస్సేన్, సురేష్, పండు కలిసి సురేంద్రకుమార్‌పై దాడి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఏపీ విద్యా పథకాలను దేశవ్యాప్తంగా అమలుచేయాలి



ఉయ్యూరు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విద్యా పథకాలను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని రాజ్యసభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కోరారు. ఉయ్యూరులోని సర్దార్ గౌతులచ్చన్న సభా ప్రాంగణంలో డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ వేదికపై రాష్ట్ర స్థాయి బహుజన సాహిత్య అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం శుక్రవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు గురజాడ వెంకటేశ్వరరావు, డాక్టర్ చిన్మయ, సాల్మన్‌రాజు, రాజులపాటి రామచంద్రరావు, దాసారి అళ్వార్‌స్వామి, నాగేశ్వరరావు, దావులూరి రాధాకృష్ణ, శంభుప్రసాద్‌ను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలోని తమిళనాడు, పశ్చిమ బెంగాళ్, బిహార్, ఒడిశా తదితర రాష్ట్రాల్లో తాను పర్యటించగా ఏపీలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తమ రాష్ట్రాల్లోనూ అమలు చేసేలా చూడాలని అక్కడి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రజలు కోరారని తెలిపారు. ఏపీలో అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా పథకాలను అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరతామని పేర్కొన్నారు. యుగ పురుషుడు అంబేడ్కర్ అడుగు జాడల్లో సీఎం వైఎస్ జగన్ పాలన కొనసాగిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరావు, బీఎస్‌పీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు జంపాన శ్రీనివాసగౌడ్, డాక్టర్ జంపాన పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు. తొలుత బహుజన జాగృతి జ్యోతిని ఆర్.కృష్ణయ్య ప్రజ్వలన చేశారు.



వైఎస్సార్ సీపీ ఆఫీస్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు



కంకిపాడులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



ఉంగుటూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ సరోజిని



కొండపావులూరులో అంబేడ్కర్‌కు నివాళులర్పించి మాట్లాడుతున్న ఎంపీపీ అనగాని రవి

బడుగుల జీవితాల్లో వెలుగు నింపిన అంబేడ్కర్

పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

పెనమలూరు: పేద, బడుగుబలహీన వర్గాల జీవితాల్లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వెలుగులు నింపారని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి వేడుకలను కామయ్యతోపులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సారథి పూలమాలలు వేసి, కేక్‌కట్ చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయాలను అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడలో 125 అడుగుల ఎత్తున అంబేడ్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోందనాన్నారు. టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, నాయకులు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, తమ్మల వరదీష్, వేమూరి బాలకృష్ణ, అంగిరేకుల సీతారామయ్య, పిన్నబోయిన రవి, కటికల క్రిస్టోఫర్, పిల్లి గోపి, తుమాటి శ్రీరాములు, చాగంటిపాటి శివరామకృష్ణ పాల్గొన్నారు. పోరంకి ప్రభునగర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే పార్థసారథి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎన్.ప్రకాశరావు, నేతలు అంకెం రాజేష్, నల్లమోతు జీవన్, అద్దెపల్లి చందు, బందెలరాజు, ఉప్పాల వీరబాబు, ముచ్చు నాగేంద్ర పాల్గొన్నారు.



కామయ్యతోపులో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

రాజ్యాంగ స్ఫూర్తిప్రదాత అంబేడ్కర్

ఉయ్యూరు: ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రచించి హక్కులను ప్రసాదించారని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. ఉయ్యూరు పట్టణంలోని ప్రధాన సెంటరులో వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు సాగాలన్నారు. మునిసిపల్ చైర్మన్ వల్లభనేని నాని, వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, కౌన్సిలర్లు తెనాలి పద్మావతి, గుంజా సుధాకర్‌బాబు, డాక్టర్ జంపాన పూర్ణిమ, సర్పంచ్ పొనుగుమాటి బాలస్వామి, ఎస్సీ ఐక్యవేదిక నాయకులు గెత్తం విజయ్‌కుమార్, పినమాల నాగకుమార్, దిరిశం జ్యోతిర్మయి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు, మండల అధ్యక్షుడు దాసే రవి, పట్టణ అధ్యక్షుడు జె.కొండలరావు పాల్గొన్నారు. ఎగినపాడు, సాయిపురం, కలవపాముల, ముదునూరు, ఆకునూరు, తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



ఉయ్యూరులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సారథి తదితరులు

గన్నవరంలో అంబేడ్కర్‌కు ఘన నివాళి

గన్నవరం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను గన్నవరం ప్రాంతంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి, పార్టీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పోలిమెట్ల జయరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్ష, కన్వీనర్లు పడమట సురేష్, నీలం ప్రవీణ్‌కుమార్, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగ రాజుకుమారి, సర్పంచ్‌లు చేబ్రోలు లక్ష్మీమౌనిక, డొక్కు వెంకన్నబాబు, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్‌లో జరిగిన జయంతి వేడుకల్లో ఎంపీపీతో పాటు ఎంపీడీవో, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో అంబేడ్కర్ చిత్రపటం వద్ద డీఎం పి.శివాజీ, వివిధ అసోసియేషన్ల నేతలు అంకం చిట్టిబాబు, బి.సంజీవరావు, వి. దుర్గారావు, ఎం.ప్రభాకరరావు, మాణిక్యాలరావు తదితరులు పుష్పాంజలి ఘటించారు. పీవీ రావు మాలమహానాడు ఉమ్మడి కృష్ణా అధ్యక్షుడు గోగులమూడి రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు సరిహద్దు ఆంథోని, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, మాల మహానాడు, బీజేపీ, సీపీఐ, వాకర్స్ అసోసియేషన్స్, పలు రాజకీయ, దళిత సంఘాల నేతలు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నక్కా గాంధీ, మహిళలు

భావితరాలకు స్ఫూర్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

గన్నవరంరూరల్: భావితరాల స్ఫూర్తి ప్రదాత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వక్తలు కొనియాడారు. మండలంలోని గ్రామాల్లో శుక్రవారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పురుషోత్తపట్నం శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ కె.కృపానందం ఆధ్వర్యంలో గ్రామస్తులు, గోపవరపుగూడెంలో సర్పంచ్ నల్లూరు వెంకటేశ్వరరావు, గొల్లనపల్లిలో సర్పంచ్ గణపవరపు శాంతి, కొండపావులూరులో ఎంపీపీ అనగాని రవి, జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పుగంటి రాజేష్, శ్రీకాంత్, ఓబిళనేని బ్రహ్మయ్య, జోజిబాబు, తుమ్మల రాయప్ప, గొంధి పరంధామయ్య, పలువురు న్యాయవాదులు, అంబేడ్కర్ యూత్ నివాళులర్పించారు.

ఉంగుటూరులో అంబేడ్కర్‌కు నివాళి

ఉంగుటూరు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు ఆచరణీయమని ఎంపీపీ వడ్లమూడి సరోజిని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆమె ప్రసంగించారు. దేశంలో అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారతకోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉంగుటూరు, ఇందుపల్లి, మానికొండ, ఆత్కూరు, పొట్టిపాడు, పెద అవుటపల్లి, వేమండ, లంకపల్లి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, సర్పంచ్ కె.వరప్రసాద్, పలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల బాటలో జగన్ పాలన

హనుమాన్‌జంక్షన్ రూరల్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ పాటుపడిన అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం, ఇందిరానగర్‌లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమలాబాయిలతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైస్ ఎంపీపీ పండు రాణి, చందు రమాదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జంక్షన్ బస్టాండ్ సెంటర్‌లో..

స్థానిక విజయవాడరోడ్డులోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ శరత్‌బాబుతో పాటుగా పలువురు రాజకీయ, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సర్పంచ్ సరిపల్లి కమలాబాయి, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, మాలమహానాడు మండల అధ్యక్షుడు తోకల నాగరాజు పాల్గొన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి మండలంలోని పలుచోట్ల ఉన్న అంబేడ్కర్ విగ్రహాల వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

కంకిపాడు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి సూచించారు. కంకిపాడులో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, సర్పంచ్ బాకీ రమణ, జగనన్న సచివాలయాల మండల ఇన్‌చార్జి రాచూరి చిరంజీవి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, సీహెచ్‌సీ చైర్మన్ మేదం ద్రావు కుటుంబరావు, ఎంపీటీసీ చిట్టూరి ప్రసాద్, మాదు వసంతరావు పాల్గొన్నారు. కంకిపాడు లాకుగూడెం వద్ద నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ జాయింట్ సెక్రటరీ రాచూరి శివరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కంకిపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ టీవీ సతీష్, సర్వేయరు భాస్కర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు. ఈడుపుగల్లు గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బూరగ బాలాజీ, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, మాజీ సర్పంచ్ అరుణ్‌కుమార్, వీరమాచనేని శ్రీనివాసరావు, నాగదేశి బాలకృష్ణ పాల్గొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఈడుపుగల్లు గ్రామంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బేతాళ శరత్‌బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత బందరు రోడ్డు నుంచి గ్రామానికి భారీ ర్యాలీ నిర్వహించారు.



లాకుగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రాచూరి శివరావు

స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్



పెనమలూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తాతినేని పద్మావతి తదితరులు

పెనమలూరు: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి అన్నారు. పెనమలూరు కొత్త దళితవాడలో శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పద్మావతి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. దళిత, పీడిత వర్గాలకు ఆశాజ్యోతి అంబేడ్కర్ అని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతలు శీలం శ్రీరాములు, కె.మాణిక్యాలరావు, శీలం రమేష్, మట్టా పెద్దబ్బాయి, పెనుమత్స సుధీర్, తాళ్లూరి అజయ్ కుమార్ పలువురు పాల్గొన్నారు. గ్రామంలో హైస్కూల్ సెంటర్‌లో అంబేడ్కర్ ఫొటోకు మాజీ సర్పంచి కిలారు వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు మాదు శ్రీనివాసరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, ఆకునూరు సుబ్బారావు, చాగంటి వెంకటేశ్వరరావు, చుండూరు శేఖర్, ఎలికే జగన్, గాలంకి చిన్నా, తెన్నేటి ప్రకాష్, బర్మావత్ వెంకటేశ్వరరావు పలువురు పాల్గొన్నారు. పెనమలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సునితాశర్మ, ఏఓ లోయ శివశంకర్‌రావు, మండల పరిషత్ సిబ్బంది అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. యనమలకుదురులో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ ఈడే చాముండేశ్వరి, నేతలు గుమ్మడి విజయ్‌కుమార్, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ వీరబాబు, కోసూరి నరేష్ కుమార్, గుమ్మడి అన్వేష్, అయోధ్య సత్యనారాయణ పాల్గొన్నారు. వణుకూరులో జరిగిన అంబేడ్కర్ జయంతి సభలో తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎన్.ప్రకాశరావు, పెనమలూరు సీఐ ఎం.కిషోర్‌బాబు, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు. పలువురికి అన్న సంతర్పణ చేశారు. చోడవరంలో అంబేడ్కర్ జయంతిని సర్పంచి కాకర్ల వెంకటరత్నం ఘనంగా నిర్వహించారు.

పలు గ్రామాల్లో అంబేడ్కర్‌కు ఘన నివాళి

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలను ఏర్పాటు చేసి అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎనికేపాడులో సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ హాజరయ్యారు. నిడమానూరులో సర్పంచ్ శీలం రంగారావు, ప్రసాదంపాడులో సర్పంచ్ సర్నాల గంగారత్నం, రామవరప్పాడులో సర్పంచ్ వరి శ్రీదేవి అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి, పరిష్కారమార్గాలపై చర్చించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీటీసీ, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



ఎనికేపాడులో మాట్లాడుతున్న గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మాదు శివరామకృష్ణ

వెల్‌నెస్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

పెనమలూరు: గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.గీతాబాయి సూచించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి ఐదేళ్లు పూర్తికావడంతో పెనమలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ గీతాబాయి మాట్లాడుతూ.. వెల్‌నెస్ సెంటర్లు ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందరికీ అందుబాటులో ఉంటాయన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నాలు, మధుమేహం, రక్తపోటు బాధితులకు ఈ సెంటర్లలో ఉచిత వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ హెల్త్ సెంటర్లకు 104 వైద్య సేవలు అనుసంధానంగా ఉంటాయన్నారు. ప్రోగ్రామ్ అధికారులు సుదర్శన్‌బాబు, విజయభారతి, వైద్యులు బిజిలీ శ్రీనివాస్, రవికుమార్, రాజా, సీహెచ్‌ఓ కుమార్, డీఎంఓ రామారావు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న జిల్లా వైద్యాధికారి గీతాబాయి తదితరులు

వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం

పెనమలూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని సంక్షేమ పథకాల లబ్ధిదారులు జి.భవాని, వసంత రాజు పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పోరంకి సచివాలయం-5 పరిధిలోని ప్రభునగర్‌లో శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి వారికి అందిన పథకాల లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు పంపిణీ చేసి, వారి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. వైఎస్సార్ పింఛన్ కానుక, ఆసరా, రైతు భరోసా, విద్యా దీవెన, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన తదితర పథకాల లబ్ధి నేరుగా అందుతోందని సంతోషం వ్యక్తంచేశారు. తాడిగడప మునిసిపల్ కమిషనర్ ఎన్.ప్రకాశరావు, టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, వైఎస్సార్ సీపీ నేతలు అంకెం రాజేష్, తోట కొండలు, నల్లమోతు జీవన్, అద్దెపల్లి చందు, ఉప్పాల వీరబాబు, ముచ్చు నాగేంద్రబాబు, చలమల జోజి, రచ్చా వెంకటేశ్వరరావు, బందెల రాజు, ముప్పాళ్ల వెంకటేశ్వరరావు, బొర్రా వెంకట రమణయ్య, ఆకునూరు సుబ్బారావు, యలమంచిలి మనోజ్, ఖాదర్ పాల్గొన్నారు.



పోరంకిలో ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి

చలివేంద్రం ప్రారంభం



కంకిపాడు: చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బాకీ రమణ, ఉపసర్పంచ్ రాచూరి చిరంజీవి సూచించారు. కంకిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఎంపీటీసీ సభ్యుడు చిట్టూరి ప్రసాద్, ఈఓ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడు పంచాయతీ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు ప్రారంభించారు. ఈ వేసవిలో పాదచారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానిని సురక్షిత తాగునీటిని ఏర్పాటు చేశారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రంలో తొలి రోజు బాటసారులు, ప్రయాణికులకు మజ్జిగ అందజేశారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రాన్ని కొనసాగించనున్నారు.

చంద్రబాబు రోడ్డుషోలో జేబుదొంగల చేతివాటం

పెనమలూరు: చంద్రబాబు రోడ్డు షోలో జేబుదొంగలు చేతివాటం చూపించారు. ముగ్గురు తెలుగు తమ్ముళ్ల నుంచి రూ.1.80 లక్షలు చోరీ చేశారు. ఈ ఘటనలపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదులు అందాయి. పెనమలూరు పోలీసుల కథనం మేరకు.. చంద్రబాబునాయుడు ఈ నెల 12వ తేదీన పెనమలూరు మండల పరిధిలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు జేబుదొంగల బారిన పడ్డారు. విజయవాడ కరెన్సీనగర్‌కు చెందిన గద్దె చంద్రశేఖర్ రోడ్‌షోను చూడటానికి కానూరు అశోక్‌నగర్ వద్దకు రాగా, అతని ప్యాంట్ జేబులో ఉన్న రూ.లక్షను జేబు దొంగలు చోరీ చేశారు. గన్నవరం మండలం తెంపల్లికి చెందిన చిట్టూరి వెంకటేశ్వరరావు కానూరు సిద్ధార్థ కాలేజీ వద్ద చంద్రబాబును వీడియో తీసే సమయంలో అతని ప్యాంట్ జేబులో ఉన్న రూ.50 వేలు చోరీకి గురయ్యాయి. గోసాల సెంటర్‌లో అదే గ్రామానికి చెందిన రాంబాబు జేబులో రూ.30 వేలను జేబు దొంగలు కాజేశారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి



కంకిపాడు: గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి సూచించారు. మండలంలోని మారేడుమాకలో మన గ్రామం-స్వచ్ఛ గ్రామం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం మంజూరు చేసిన డస్ట్‌బిన్‌లను ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి గ్రామస్తులకు పంపిణీ చేశారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం అందరి లక్ష్యం కావాలని సూచించారు. సర్పంచ్ సీహెచ్ ఆదర్శకుమార్, దుర్గగుడి బోర్డు మాజీ సభ్యుడు నెరుసు సతీష్ పాల్గొన్నారు.